108లో ప్రసవం

108లో ప్రసవించిన బిడ్డ

బజార్‌హత్నూర్, జూలై 28 : మండలంలోని గోకొండకు చెందిన కిరణ్‌బాయి 108లో ప్రసవించిన సంఘటన ఆదివారం బజార్‌హత్నూర్ మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని గోకొండ గ్రామానికి చెందిన జాట్పే కిరణ్‌బాయి నెలలు నిండడంతో పురటినొప్పులు ఒక్కసారిగా రావడంతో కుటుంబీకులు 108కి కాల్ చేయడంతో గ్రామానికి చేరకున్న అంబులెన్స్ గర్భిణీని మండలకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తీసుకు వస్తున్న క్రమంలో మార్గ మధ్యలోని చింతల్‌స్వాంగి గ్రామ సమీపంలో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు ఈఎంటీ రవీంధర్, పైలెట్ రాజారాం తెలిపారు.

తొలి పంటను రోగులకు పంపిణీ

ఉట్నూర్, జూలై 28 : మండలంలోని చీమ నాయక్‌తాండాకు చెందిన గిరిజన రైతు జాదవ్ రాజ్‌కుమార్ ఉదారత చాటుకున్నారు. ఆదివారం ఏజెన్సీలోనే కొత్తగా పండించిన డ్రాగన్ తన తొలి పంటను దవాఖానలో చికిత్స పొందుతున్న రోగులకు అందించారు. ఆసుపత్రి వైద్యుడు కపిల్ జాదవ్, లంబాడీ జేఏసీ నాయకులు జాదవ్ శివాజీ, బానోత్ రామారావు, పవార్ దేవిదాస్, ఆడే విశ్వనాథ్, బహదూర్ సింగ్, కృష్ణ, తరుణ్ జాదవ్‌లు పాల్గొన్నారు.

నాందేవ్ కాంబ్లే వర్ధంతి

నార్నూర్, జూలై 28 : డీసీసీబీ మాజీ చైర్మన్ నాందేవ్‌కాంబ్లే సేవలు చిరస్మరణీయమని సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్ అన్నారు. మండలంలోని గుంజాలలో నాందేవ్ కాంబ్లే వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల నాయకులు ఆధ్వర్యంలో నాందేవ్ కాంబ్లే చిత్రపటానికి నివాళులర్పించారు.

ఎదులాపురం, జూలై 28 : మాజీ డీసీసీబీ చైర్మన్ దివంగత కాంబ్లే నాందేవ్ తృతీయ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాభావు సాఠే అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డికే నాందేవ్ మాట్లాడుతూ.. దళితుల అభివృద్ధి కొరకు నిరంతర కృషి చేశారని తెలియజేశారు.

31న చలో హైదరాబాద్

నార్నూర్, జూలై 28 : హైదరాబాద్‌లో ఈ నెల 31వ తేదీన నిర్వహించే సభకు మధ్యాహ్న భోజన కార్మికులు తరిలివచ్చి విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సభ్యుడు ఝూ డే నాందేవ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ..మధ్యాహ్న భోజనం ప్రారంభం నుంచి కేవలం రూ.వెయ్యికే పని చేస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.2వేలు చేసిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.10వేలు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. కూరగాయలు, సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ నుంచి పెండింగ్‌లో ఉన్న బిల్లు వెంటనే చెల్లించాలన్నారు. ఇక్కడ మధ్యాహ్నకార్మికులు ఝూడే తాయిబాయి, శివాబాయి, సులోచనబాయి, జైతుబాయి, లక్ష్మిబాయి, మునబాయి ఉన్నారు.

బుద్ధుడు చూపిన మార్గాన్ని అనుసరించాలి

ఇంద్రవెల్లి, జూలై 28 : ప్రపంచానికి శాంతి, కరుణ, మైత్రి అహింసయుత సిద్ధాంతాలను బోధించిన గౌతమ బుద్ధుడి మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పూజ్య భంతే జీవక్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ప్రభుద్ధనగర్ కాలనీలోని సామ్రాట్ అశోక్ బుద్ధ విహార్‌లో వర్షవాస్ దివస్ సందర్భంగా భంతేలు జీవక్, పూర్ణ, ప్రజ్ఞలు బుద్ధుడితోపాటు అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, భారతీయ బౌద్ధ మహాసభ మండలాధ్యక్షులు సంతోష్, వైజనాథ్, సోన్‌కాంబ్లే గోపినాథ్, సంజీవ్, సందీప్, ప్రదీప్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మాంసం విక్రయ దుకాణాలు తనిఖీ

బజార్‌హత్నూర్, జూలై 28 : మండలకేంద్రంలోని చికెన్, మటన్ మాంసం విక్రయ దుకాణాలను ఆదివారం మండల పశువైద్యాధికారి డా.పర్వేజ్ హైమాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు రోగాల భారిన పడే అవకాశం ఉందన్నారు. కావున మాంసం ప్రియులు అధికం కావడంతో మాంసం విక్రయ దారులు పలు సలహాలు సూచనలు పాటించాలని సూచించారు.

పేద విద్యార్థులకు అండగా ఉంటాం

ఎదులాపురం, జూలై 28 : పేద విద్యార్థులకు అవసరమైన వాటిని అందిస్తూ వారికి అండగా ఉండేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని హ్యూమన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి ఇంతేకాబ్ ఆలం అన్నారు. ఆదివారం పట్టణంలోని బాలక్ మందిర్ పాఠశాలలో స్కూల్, కళాశాల విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు.

బండారి దేవన్న జన్మదిన వేడుకలు

ఎదులాపురం, జూలై 28 : ఆదిలాబాద్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త, లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ బండారి దేవన్న జన్మదిన వేడుకలను ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని కేఆర్‌కే కాలనీలోనివృద్ధాశ్రమంలో సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మధుసుదన్, గంగయ్య, సత్తెన్న, ప్రకాష్, డాక్టర్ ప్రపుల్ వరేఖ, భగవన్ దాస్ పాల్గొన్నారు.

తప్పు సరిదిద్దుకున్నారు..

ఎదులాపురం, జూలై 28 : చేసిన తప్పును కాకతీయ యూనివర్సటీ అధికారులు ఎట్టకేలకు సరి చేశారు. దీంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఆదిలాబాద్ డిగ్రీ ఆర్ట్స్ కళాశాలలో చివరి సెమిస్టర్ పరీక్షలు రాసిన 15 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు ఫలితాలు వెలువడడంతో ఆందోళనకు గురయ్యారు. ఈ విషయాన్ని ఎస్ఐవో (స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్) ప్రతినిధులు యూనివర్సిటీ అధికారులు, జిల్లా పాలనాధికారి దృష్టికి తీసుకెళ్లగా యూనివర్సిటీ అధికారులు స్పందించారు. 15 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై ఫలితాలు రావడంతో వారి సమస్యకు పరిష్కారం లభించిందని ఎస్ఐవో పబ్లిక్ రిలేషన్స్ రాష్ట్ర కార్యదర్శి ఫైజల్ ఖాన్, క్యాంపస్ సెక్రటరీ తాజ్ తెలిపారు. ఈ సందర్భంగా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

మండలవాసికి సేవారత్న పురస్కారం

కడెం, జూలై 28 : మండలంలోని చిన్నబెల్లాల్ గ్రామానికి చెందిన సౌదాని వెంకటరమణ యాదవ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఆదివారం హైదరాబాద్‌లో శ్రీ త్యాగరాయ గానసభ మెగా ఎంటర్‌ప్రైజేస్ కార్యక్రమంలో భాగంగా రమణ యాదవ్‌కు స్వర్ణ నంది సేవారత్న పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మా జీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్, సినీ ప్రముఖులు జెమిని సురేశ్, అనూ, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం, శిరీష్‌రెడ్డి ఉన్నారు.

ఉత్తమ సేవకు స్వర్ణ నంది పురస్కారం

ఉట్నూర్ రూరల్, జూలై 28 : మండలంలోని హస్నాపూర్ గ్రామానికి చెందిన రాథోడ్ మహేంద్ర నాయక్ స్వర్ణ నంది పురస్కారం అందుకున్నారు. మహేంద్రనాయక్ గతంలో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు, వివేకనంద యువజన సంఘం సభ్యుడిగా చేసిన సేవలకు హైదరాబాద్ లోని త్యాగరాయగాన సభలో మెగా ఎంటర్ ప్రైజెస్ వారు స్వర్ణ నంది పురస్కారం అందించారని తెలిపారు.

వాగు ప్రాంతాలలో పోలీస్‌ల సహాయం

- వాగులు దాటేందుకు తాళ్ల ఏర్పాటు
- అత్యవసరమైతేనే వాగు దాటాలని సూచన
- గిరిజన గ్రామాలలో పోలీసుల అవగాహన

వాగుకు ఇరువైపుల తాడు ఏర్పాటు చేసిన పోలీసులు

ఉట్నూర్, జూలై 28 : పోలీసులు వాగు పరివాహక ప్రాంతాలపై నిఘా ఉంచారు. గిరిజనులు నిత్యవసర అవసరాలకు గాను నిండుగా పారుతున్న వాగులు దాటుతుండడంతో గిరిజనులకు అవగాహన కల్పిస్తున్నారు. నిండుగా పారుతున్న వాగులు దాటొద్దని సూచించడంతో పాటు పలు వాగులపై దాటడానికి గాను రెండు వైపుల సహాయంగా తాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. వారం రోజులుగా ఏకదాటిగ కురుస్తున్న వర్షాలతో చాలా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని గంగాపూర్ వాగు నిండుగా పారడంతో గంగాపూర్, ఎర్రగుట్ట, గంగాపూర్, పరివాహన ప్రాంతాలు, నర్సాపూర్-జే వాగు ప్రాంతాలైన నర్సాపూర్-జే, భీముగూడ, అడ్డగూడ, లెండిగూడ, శాంతాపూర్, వంకతుమ్మ లాంటి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

డీఆర్ఎఫ్ బృందం సహాయం

అపత్కర సమయంలో ఆదుకునే పోలీస్ ఆధ్వర్యంలో ప్రత్యేక దళం డీఆర్ఎఫ్ ఏజెన్సీలోని గిరిజనులకు తమ సహాయసహకారాలు అందిస్తుంది. వాగు పరిసర ప్రాంతాలలో వాగులు తాళ్ల సహాయంతో దాటిస్తూ గిరిజనుల మన్నలను పొందుతున్నారు. ఇటీవల గంగాపూర్ వాగులో కొట్టుకుపోయిన గిరిజనుడి శవాన్ని మూడు రోజులకు వెతికి వెలికితీశారు. ఇందుకు పోలీసులు నిరంతరం శ్రమించి శవాన్ని గుర్తించారు. వాగుల వద్ద నిరంతరం గస్తీ నిర్వహిస్తూ పోలీసులకు సహాయ సహకారాలు అందిస్తున్నారు.

గిరిజనులకు అవగాహన కల్పిస్తున్నాం
-ఉట్నూర్ ఎస్ఐ మనోహర్

ఏకదాటిగా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు తీవ్రంగా పారుతున్నాయి. ఇటీవల గంగాపూర్ వాగు దాటుతూ ఓ యువకుడు గల్లంతయ్యాడు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఉట్నూర్ డీఎస్పీ నగేందర్ ఆదేశాల మేరకు వాగు పరివాహక ప్రాంతాలలో గిరిజన గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నాం. వాగులు దాటేందుకు తాళ్ళు ఏర్పాటు చేశాం.

అడవి కాకర అమ్ముతున్న పారడీలు

అడవి కాకర ప్రియం

అడవి(బోడ) కాకరకు భలే గిరాకీ ఉంది. అడవుల నుంచి సంచార పారడీలు, రైతులు సేకరించి పల్లెలు, పట్టణాల్లో అమ్ముతున్నారు. ఔషధ గుణాలు మెండుగా ఉండడంతో డిమాండ్ బాగా ఉంది. దాదాపు ప్రస్తుతం కిలో ధర రూ.300-రూ.500లకు పలుకుతున్నది. సీజనల్‌లో కొన్నిసార్లయినా తినాలనే ఉద్దేశంతో చాలా మంది కొనుగోలు చేస్తున్నారు.

- భీంపూర్, జూలై 28

అ'పూర్వ' సమ్మేళనాలు

గురువులను సన్మానిస్తున్న శిశుమందిర్ పూర్వ విద్యార్థులు

కుంటాల : 2003-04 పూర్వ విద్యార్థులు


సారంగాపూర్: 2004-2005 పూర్వ విద్యార్థులు

ఎదులాపురం/కుంటాల/సారంగాపూర్, జూలై 28 : 25 ఏళ్ల తర్వాత ఆదివారం సరస్వతీ శిశుమందిర్ పాఠశాల విద్యార్థులు మళ్లీ కలుసుకున్నారు. మండల కేంద్రంలోని సృజన విద్యానిలయంలో 2003-04 సంవత్సరం ఏడోతరగతి చదువుతున్న విద్యార్థులు, సారంగాపూర్ ఉన్నత పాఠశాలలో 2004-2005 సంవత్సరానికి చెందిన పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. ఆడిపాడి సందడి చేశారు. విద్య నేర్పిన గురువులను సన్మానించారు.

పోరాటాలు ఉధృతం చేస్తాం

నిర్మల్ అర్బన్, జూలై 28 : మధ్యాహ్న భోజన కార్మికుల పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే పోరాటాలు చేస్తామని సీఐటీయూ ప్రదాన కారదర్శి సురేశ్ అన్నారు. ఆదివారం నిర్మల్ పట్టణంలోని పీఆర్టీయూ భవన్ నిర్వహించిన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా కార్యదర్శి రాద, నాయకులు లక్ష్మి, మంజుల, రజిత, సరిత, గిరిజన సంఘం ప్రదానకార్యదర్శి శంబూ ఉన్నారు.

శ్రీరాజ రాజేశ్వర ఆలయంలో సప్తాహం

కుభీర్, జూలై 28 : మండలంలోని పార్డి (బీ) గ్రామంలోని శ్రీరాజ రాజేశ్వర ఆలయంలో ఆదివారం సప్తాహ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించిన దత్తాత్రి మహారాజ్ సప్తాహ వేడుకలను చైర్మన్ మోహన్‌తో కలిసి ప్రారంభించారు.

మొక్కలు నాటి రక్షించాలి

భైంసా, జూలై, 28 : మొక్కలు నాటి సంరక్షించాలని ఫారెస్టు అధికారి రాథోడ్ రమేశ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని గడ్డెన్నవాగు ప్రాజెక్టు సమీపంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి మాట్లాడారు. ఇందులో డీఆర్‌వో ఇర్ఫానోద్దిన్, బీట్ అధికారి లేనిన్, అటవీశాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

డ్రైవర్ మృతి

నిర్మల్ అర్బన్, జూలై 28 : నిర్మల్ పట్టణంలోని సోఫినగర్ కాలనీలో రోడ్డు పక్కన నిలిపి ఉన్న లారీలో అనుమానాస్పదంగా డ్రైవర్ మృతి చెందిన ఘనట ఆదివారం నిర్మల్‌లో చోటు చేసుకుంది. నిర్మల్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు లారీలో స్టీలు తీసుకువచ్చిన డ్రైవర్ లారీని ధర్మకాంట వద్ద తూకం వేసేందుకు తీసుకెల్లాడు. రోడ్డు పక్కన నిలిపి ఉంచిన లారిని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరకున్న ఏఎస్సై బాబురావు క్యాబిన్‌లో మృతి చెందిన డ్రైవర్ మారుతిగా గుర్తించారు. గుండెపోటుతో మృతి చెంది ఉంటాడని స్థానికులు బావిస్తు ఉండగా కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా

నిర్మల్ అర్బన్, జూలై 28 : నిర్మల్ జిల్లాలో వినియోగదారుల హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ జిల్లా చైర్మన్ టీఎల్ఎన్ చారీ అన్నారు. హైదరాబాద్‌లోని సారస్వత పరిషత్‌లో జరిగిన సమావేశంలో ఆయనను జిల్లా చైర్మన్‌గా నియమించారు. ఈసందర్భంగా నియామక పత్రాన్ని సంస్థ చైర్మన్ నాగేశ్వర్ రావు, రాష్ట్ర చైర్మన్ శ్రీకాంత్ ఆయనకు అందజేశారు.

వీల్ సైకిల్ అందజేత

భైంసా, జూలై, 28 : భైంసా పట్టణంలోని గణేశ్ నగర్‌కు చెందిన ఆరె విట్టల్ గత పది సంవత్సరాల నుంచి కాలు లేక నడవలేని స్థితిలో గమనించిన తూమోల్ల ముత్తన్న సేవా సమితి అధ్యక్షుడు తూమోల్ల దత్తాత్రి ఆదివారం వీల్ సైకిల్‌ను అందించారు.

విరాళం..

భైంసా, జూలై, 28: పట్టణంలోని గోపాల్‌నగర్‌లో నిర్మించ తలపెట్టిన మహా పోచమ్మ ఆలయానికి ఆదివారం లాలు యాదవ్ తన సొంత భూమిలో ఒక ప్లాటును ఆదివారం విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు లాలు యాదవ్‌ను పూలమాల శాలువాతో సత్కరించారు.

పనుల్లో నిర్లక్ష్యం వద్దు

ఖానాపూర్, జూలై 28 : మున్సిపాలిటీలో చేపడుతున్న పారిశుధ్య పనుల్లో సిబ్బంది నిర్లక్ష్యం వాహిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం హెచ్చరించారు. ఆదివారం గోదావరి వద్ద ఎల్లమ్మ ఆలయం ప్రాంగనంలో జరుగుతున్న పారిశుధ్య పనులు, వాటర్ ట్యాంక్ పైప్ లైన్ మరమ్మతు పనులను పరిశీలించారు.

ఆపరేటర్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

భీంపూర్, జూలై 28 : మండలంలోని కరంజి(టి) పంచాయతీలో మీసేవ సెంటర్ ఏర్పాటు, ఆపరేటర్ కోసం చివరి తేదీ 28 వరకు 10 దరఖాస్తులు వచ్చాయి. ఇంటర్మీడియట్ ఆపై చదువులు ఉన్న పొదుపు సంఘాల మహిళలను ఎంపిక చేసి తరువాత వారికి మీసేవ విధివిధానాలు ,ఆపరేటింగ్‌పై మూడు నెలలపాటు శిక్షణ ఇవ్వనున్నారు. కాగా ఇప్పటికే మండలకేంద్రం భీంపూర్ సహా గ్రామీణ బ్యాంకు ఉన్న అర్లి(టి)లో మీసేవ కేంద్రాలు ఉన్నాయి .

పెన్‌గంగకు ఎగువ నుంచి వరదనీరు

భీంపూర్, జూలై 28 : ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో పెన్‌గంగకు ఎగువ మహారాష్ట్ర ప్రాజెక్టులనుంచి వరదనీరు వచ్చి చేరుతున్నది. భీంపూర్ మండల సరిహద్దు గుబిడి, గోముత్రి,అంతర్గాం, అర్లి(టి),వడూర్,గొల్లగడ్,తాంసి(కె) రేవుల గుండా ప్రవాహం కొనసాగుతున్న ది.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఇచ్చోడ, జూలై 28 : మండలకేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ కళ్లెం దయాకర్ రెడ్డి ఇటీవలే గుండెపోటుతో మృతి చెందారు. ఆదివారం విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారి స్వగృహానికి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ నిమ్మల ప్రీతం రెడ్డి, మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ గాడ్గె సుభాష్ ఉన్నారు.

బజార్‌హత్నూర్, జూలై 28 : మండలంలోని దేగామ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల కన్వినర్ రాజారాం మాతృమూర్తి కానిందే అంబుబాయి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందడంతో ఎమ్మెల్యే జాదవ్ అనిల్ తన కార్యా కర్తలతో కలిసి కుటుంబ సభ్యులను పరామ ర్శించి నివాళులు అర్పించారు.

ఇచ్చోడ(సిరికొండ), జూలై 28 : సిరికొండ మాజీ ఉప సర్పంచ్ చిన్న రాజన్న తండ్రి రాజన్న ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఎంపీ గొడం నగేశ్ వారి స్వగృహానికి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఇచ్చోడ, జూలై 28 : మండలకేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ కళ్లెం దయాకర్ రెడ్డి ఇటీవలే గుండెపోటుతో మృతి చెందారు. ఆదివారం కాంగ్రెస్ నాయకులు అశ్విన్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.

ఘనంగా చుక్కల పండుగ

ఉట్నూర్ రూరల్, జూలై 28: మండలంలోని గంగన్నపేట్, లక్కారం, పాత ఉట్నూర్ గ్రామాలలో నేతకాని కులస్తులు చుక్కాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పోచమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మేడి ఆశన్న, దూట మహేందర్, బండి గంగన్న, నర్సయ్య, రాజన్న, భాస్కర్, మల్లయ్య, నవీన్, గంగేశ్వర్, రాజేశ్వర్, శివాజి పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయాలి

ఉట్నూర్ రూరల్, జూలై 28 : మండలంలోని ఎక్స్‌రోడ్ నుంచి ఆసిఫాబాద్‌కు వెళ్లే ప్రధాన రహదారి మరమ్మతులు చేపట్టాలని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు జాదవ్ సోమేష్ అన్నారు. ఈ సందర్భంగా హస్నాపూర్‌లో రహదారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా రహదారి పూర్తిగా చెడిపోయిందని అన్నారు. ఇప్పటికైన రోడ్డుకు మరమ్మతులు చేసి ఈ సమస్య పరిష్కరించాలని కోరారు.

వరకట్నం కేసులో ముగ్గురు రిమాండ్

ఇంద్రవెల్లి, జూలై 28 : అధనంగా వరకట్నం కావాలని వేధింపులు చేస్తూ భార్య అనుసూయను ఆత్మహత్య చేసుకోవడానికి కారకులైన భర్తతోపాటు అత్తమామలు ముగ్గురి ని రిమాండ్ చేసినట్లు ఎస్ఐ దుబ్బాక సునీల్ ఆదివారం సాయంత్రం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం...మండలంలోని ధనోరా(బీ)గ్రామానికి చెందిన అను సూయ(24)ను గత 6సంవత్సరాల క్రితం ఇంద్రవెల్లి మండల కేంద్రానికి చెందిన జతురే శివాజీతో వివహం అయింది. కట్నం కింద ఐదు తులాల బంగారంతోపాటు ఇంటి సామాగ్రి ఇచ్చారు. అయితే మళ్లి అధనంగా కట్నంగా 20వేల రూపాయలు తీసుకోరావాలని అనుసూయకు గత కొంతకాలం నుంచి భర్త శివాజీతోపాటు అత్తమామలు జతురే అంగద్, జతురే దైవబాయిలు మానసికంగా వేధిస్తున్నారని, అనుసూయ పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకుంది. అనుసూయ ఆత్మహత్యకు కారకులైన భర్త జతురే శివాజీ, అత్తమామలు జతురే అంగద్, దైవబాయి(దైవశాల)ను జిల్లా కేంద్రంలోని జైలుకు రిమాండ్ చేశామని తెలిపారు.

ఇరువురిపై కేసు నమోదు

ఎదులాపురం, జూలై 28 : మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గనగర్ కమాన్ వద్ద జరిగిన దాడి కేసులో పిట్టలవాడ, దుర్గనర్‌కు చెందిన ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు మావల ఏఎస్ఐ యూన్సిస్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని దుర్గనగర్ కమాన్ వద్ద కూరడే కైలస్ అక్కడి నుండి ఇంటికి వెళ్లుతున్నాడు. ఈ క్రమంలోనే కమాన్ వద్ద ఉన్న సుఖ్‌దేవ్ సన్నీ,వికాస్, శ్రీకాంత్‌లు కూరడే కైలస్‌ను బెరించారు. ఈ విషయాన్ని కైలస్ తన అన్న కురడే మధుకు ఫోన్ ద్వారా చెప్పారు. దీంతో వెంటనే అక్కడికి చేరుకున్న మదు నా తమ్ముడిని ఎందుకు బెదిరించారని అనాడంతో మాటా మాటాపెరిగి సుఖ్‌దేవ్‌సన్ని తన చెతికి ఉన్న కడియతో తలపై కొట్టాడు. దీంతో మదుకు గాయం అయింది. ఈ మేరకు మావల పోలీస్ స్టేషన్‌కు మదు ఫిర్యాదు చేయడానికి వచ్చి తిరిగి వెళ్లిపోయాడు. ఈ సమయంలోగా పోలీసులు దాడి చేసి వారిని స్టేషన్ పిలిపించారు. పోలీస్ స్టేషన్ సమీపంలో వచ్చిన సుఖ్‌దేవ్‌సన్ని, వికాస్, శ్రీకాంత్‌ను మదుతో పోలీస్ స్టేషన్‌కు వచ్చిన మరికొందరు ఆ ముగ్గురిపై దాడి చేశారు. ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

గ్రామాల్లో ఘనంగా ఆషాఢ బోనాలు

పులిహోర పంపిణీ చేస్తున్న మహిళలు

బోనమెత్తుకున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

బోనమెత్తిన ఆటో డ్రైవర్లు..

తాంసి, జూలై 28 : మండలకేంద్రంతోపాటు కప్పర్ల, వడ్డాడి, జామిడి, గోట్కూరి, సవర్గాం గ్రామాల్లో మహిళలు గ్రామదేవతలకు ఆకాడి బోనాలు సమర్పించారు. ఆదివారం పొన్నారి గ్రామంలో ఆటో యూనియన్ డ్రైవర్లు కలిసి బోనాలు సమర్పించారు. ప్రతి ఏడాది మొక్కలు చెల్లించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ డ్రైవర్లు మహేందర్, స్వామి, తిరుపతి, రవికాంత్, ఎల్లన్న, ఈదపు మహేందర్ పాల్గొన్నారు.

గట్టు మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

భైంసా, జూలై, 28: పట్టణంలోని గట్టు మైసమ్మ ఆలయంలో ఆదివారం నిర్వహించిన బోనాల పండుగలో ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొన్నారు. బోనం కుండలతో అమ్మవారి వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ బీ. గంగాధర్, బీజేపీ సీనియర్ నాయకులు సతీష్ రావుతో పాటు బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

నిర్మల్ అర్బన్, జూలై 28 : నిర్మల్ పట్టణంలోని 42 వార్డులకు చెందిన ప్రజలను స్థానిక బంగల్‌పేట్ కాలనీలోని మహాలక్ష్మీ ఆలయం, శాంతినగర్ కాలనీలోని పోచమ్మ, మైసమ్మ ఆలయం, శాస్త్రినగర్ కాలనీలోని మారెమ్మ ఆలయాల్లో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బోథ్, జూలై 28 : మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం ఆషాఢ బోనాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కౌఠ(బీ)లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లికి బోనాలు వేశారు. డప్పులు బాజాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. మహాలక్ష్మి పోచమ్మ, ఊర పోచమ్మ, ముత్యాల పోచమ్మ, మహాలక్ష్మి పోచమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

బేల, జూలై 28 : పార్టీ బలోపేతానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని, రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అందరూ కలిసి పని చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ కన్వీనర్ విజయ బోయర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సన్మానం

భైంసా, జూలై, 28 : పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో పదోతరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన కారణంగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం హైదరా బాద్‌లో ఆదివారం ప్రధానోపాధ్యాయులు భోజన్న, దేవెంధర్, రాజును పూలమాల శాలువాతో సత్కరించారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఎదులాపురం, జూలై 28 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాడడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఎఫ్ఆర్‌వో గులాబ్‌సింగ్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ పురుషుల డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్వో ఇబ్రహీం షీరిప్, ఎఫ్ఎస్‌వో అహ్మద్‌ఖాన్, ఎఫ్‌బీవో శాంత, శివరత్న,రహయాబాయి ప్రిన్సిపల్ లక్ష్మీప్రసన్న, లెక్చర్లు,విద్యార్థులు తదితరులుఉన్నారు.

ఉట్నూర్ రూ